తెలంగాణ ప్రభుత్వం

పత్రికలో ప్రచురించవలసిన నోటిఫికేషన్

జిల్లా సంక్షేమాధికారిణి, మ.శి.వి. మరియు వ.వృ.శాఖ

సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, మహబూబ్ నగర్ జిల్లా

నోటిఫికేషన్ నెం.1/A/2017, తేది: 10.08.2017

## అనుబంధం- I

విషయం: మ.అ. మరియు శి.సం. శాఖ - మహబూబ్ నగర్ జిల్లా, ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు (6) లో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు మరియు మినీ అంగన్ వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్/ విడుదల చేయడం - గురించి.

@@@@@

మహబూబ్ నగర్ జిల్లాలోని, (6) ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు కార్యాలయ పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు మరియు మినీ అంగన్ వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అర్హులైన మహిళా అభ్యర్థినుల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఖాళీలు మరియు అర్హతకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఈ http://wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలి.

## అనుబంధం - II

I. ఖాళీల వివరాలు:

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | ప్రాజెక్టు పేరు | మండలం పేరు | గ్రామ పంచాయతీ పేరు | అంగన్ వాడీ కేంద్రం పేరు | ఖాళీ పోస్టు వివరము | | | రిజర్వు చేయబడిన కేటగిరి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | అంగన్ వాడీ టీచర్ | అంగన్ వాడీ హెల్పర్ | మినీ అంగన్ వాడీ టీచర్ | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7(a) | 7(b) | 7(c) | 8 |

## అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు

1. అభ్యర్థిని తప్పనిసరిగా 10 వ తరగతి ఉత్తీర్ణురాలయి ఉండాలి.
2. జనరల్ కేటగిరిలో దరఖాస్తు చేసుకొనే అభ్యర్థినులు నోటిఫికేషన్ విడుదలైన నాటికి 21 సంవత్సరాల వయస్సు నిండి ,35 సంవత్సరాల వయస్సు మించకుండా ఉండాలి.
3. అభ్యర్థిని తప్పనిసరిగా వివాహితురాలయి ఉండాలి.

4. అభ్యర్ధిని తప్పనిసరిగా స్థానికంగా ఆ గ్రామ పంచాయతీలో నివసిస్తూ ఉండాలి.
5. ఎస్.సి., ఎస్.టి. కి కేటాయించబడిన అంగన్ వాడీ కేంద్రాలకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్ధినులు 18-35 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులు.
6. ఎస్.సి.కి కేటాయించబడిన అంగన్ వాడీ కేంద్రాలకు అదే గ్రామ పంచాయతీకి చెందిన అభ్యర్ధినులు అర్హులు.
7. ఎస్ టి కి కేటాయించబడిన అంగన్ వాడీ కేంద్రాలకు అదే హ్యాబిటేషన్ కు చెందిన అభ్యర్ధినులు అర్హులు.

ఈ క్రింద తెలుపబడిన వికలాంగులైన అభ్యర్ధినులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

i. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
ii. అంధత్వం ఉన్నప్పటికీ (Escort) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించ గలిగిన వారు.
iii. కాళ్ళు, చేతులకు సంబంధించిన అంగవైకల్యం కలిగినప్పటికీ పూర్వ ప్రాధమిక విద్యను నేర్పుటకు గాని, పిల్లల సంరక్షణ గాని ఎలాంటి ఆటంకం లేకుండా చేయగలిగినవారు.

## జతపరచవలసిన ధృవ పత్రాలు (Scanned copies)

1. పుట్టిన తేది / వయస్సు ధృవీకరణ పత్రం.
2. కుల ధృవీకరణ పత్రం.
3. విద్యార్హత ధృవీకరణ పత్రం. పదవ తరగతి మార్కుల జాబితా.
4. నివాసస్థల ధృవీకరణ పత్రం.
5. అంగవైకల్యం కలిగిన వారు వైద్యాధికారి ధృవీకరణ పత్రం.
6. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణ పత్రం.
7. అనాధ అయితే అనాధ సర్టిఫికెట్.
8. వికలాంగులు అయినచో సంబంధించిన సర్టిఫికెట్.

దరఖాస్తుతో పాటు తగు ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారి అటెస్టేషన్ తో తేది 24/8/17 సాయంత్రం 5.00 గం.లలోపు ఈ క్రింద తెలిపిన అన్ లైన్ లింక్ ద్వారా సమర్పించాలి.

ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు పరచడానికి గానీ, మార్పులు చేయడానికి గాని ఈ క్రింద సంతకం చేసిన అధికారి వారికి పూర్తి అధికారం ఉంది.

M G Rao

జిల్లా సంక్షేమాధికారిణి, మ.శి.వి. మరియు వ.వ్య.శాఖ/

సమగ్ర శిశు అభివృద్ధి అధికారి ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు, జిల్లా.

# నోటిఫికేషన్ పై సవరణ

ఈ కార్యాలయ సర్క్యులర్ మెమో సంఖ్య.4207/ICDS-3/2016, తేది: 02.06.2017కు జతపరచిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అనుబంధము-II నందు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు పాయింట్-2 నందు "**నోటిఫికేషన్ విడుదలైన**" దానికి బదులుగా "**తేది 01.07.2017**" అని మార్చనైనది.

సంచాలకుల వారి తరపున

కు

1. జిల్లా సంక్షేమాధికారులందరికి
2. శిశు అభివృద్ధి అధికారులందరికి ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు
3. దీని ప్రతిని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, హైదరాబాద్ మరియు వరంగల్ గారికి సమాచార నిమిత్తమై.